## దేవుడు కష్టమును ముళ్లను చెమటను పురుషాధికారమును అనమతింప కోరుచున్నాడా?

లేదు! అయితే ఆదికాండము 3:16-19లో దేవుడెందుకు ఇలా ఆజ్ఞాపించాడు?

> **Key Term**
>
> יִמְשָׁל
>
> *yimshal* - **he will rule**

"..అతడు నిన్ను ఏలును...ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు
దాని పంట తిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును.
నీవు నేలకు చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు"

**దేవుడు ఒక పరిస్తితిని అనుమతిస్తే, అది ఎప్పుడు అలా వుండాలని కోరుకుంటాడా?**
దేవుడు లోకాన్ని సంపూర్ణ ఐక్యతతో సృష్టించాడు (ఆదికాండము 1-2). ఆదికాండము మూడవ అధ్యాయం పతనమును గూర్చిన అత్యంత విషాధకరమైన కథను వివరిస్తుంది. పాపము దేవుని సృష్టిని వరించి ఆయన బిడ్డలలో భయాన్ని అవమానాన్ని పాపస్వభావాన్ని తీసుకొచ్చింది. పతనమైన మానవ ప్రపంచము ఇక ఎన్నడూ దేవుని స్వారూప్యతను ప్రతిఫలింపనియ్యదు.

## సూచించుటా లేక వివరించుటా?

### ఆదికాండము 3వ అధ్యాయంలో బయలుపరచబడినది ప్రజలపట్ల దేవునికున్న ఉద్దేశమా? లేక పాపముయొక్క ప్రతిఫలమా?

ఆదికాండము 3:14-19లో దేవుడు అనేక విషయాలు ప్రకటించాడు. అయితే అవి ఎందునిమిత్తమో ఒకసారి పరిశీలిద్దాం. ఇక్కడ దేవుడు సూచించుచున్నది తాను కోరుకున్న లోకమును గూర్చియా? లేక పతనమైన లోకముపైకి వచ్చిన ప్రతిఫలమును గూర్చియా? ఉదహరణకి.:

- ముళ్లు మరియు ముళ్లచెట్లు -

దేవుడు ముళ్లను కోరుతున్నాడా లేక వేదనలనుగూర్చి వర్ణిస్తున్నాడా?

- నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు -

దేవుడు కోరుచున్నది చెమటనా లేక శ్రమనుగూర్చి వర్ణిస్తున్నాడా?

- వేదనతో పిల్లలు కనుట -

దేవుడు బాధను కోరుతున్నాడా లేక ప్రతిఫలమును గూర్చి వర్ణిస్తున్నాడా?

- భర్తపట్ల స్త్రీకి వాంఛ -

స్త్రీ భర్తనుకోరుట (త్సుక్వ) దేవుని ప్రణాళికనా లేక పతనం యొక్క ప్రతిఫలమా?

- పురుషుడు స్త్రీని ఏలుట -

పురుసుడు స్త్రీని ఏలుట (మషాల్) దేవుని ప్రణాళికా లేక పతనం యొక్క ప్రతిఫలమా?

అవిధేయులపట్ల దేవుడు బాధను ముళ్లను చెమటను కోరినట్లయితే మనము వాటినుండి ఉపశమ నము పొందే అవకాశము వుండివుండేదా? వ్యవసాయకులు ముళ్లను తీయకుండా వాటిని నాటవలసి వచ్చేది. మన పనిలో విశ్రాంతి అనేది లేకుండా నిరంతరము చెమట కారుస్తూ వుండేవారము. స్త్రీలు పిల్లలకు జన్మనిచ్చే సమయంలో (ఆహ్-ఓహ్!) బాధనివారణ మందు, చల్లటి వస్త్రములు, ఆదరణ కరమైన మాటలు వంటివి వుండేవికావు. మన బాధను అధికము చేయుట దేవుని ఉద్దేశమా? ఎంతమాత్రం కానేకాదు!

## మషాల్ - ఏలుట

ప్రారంభములోని దేవుని సంపూర్ణ ప్రణాళికలో ఐదు రకాల పరిణామాలు చోటుచేసుకున్నట్లు ఆదికాం డము 3:14-19 వచనాలు తెలియచేయుచున్నాయి. అయితే కొద్దిమంది బైబిలు బోధకులు చివరి రెండు మాటలైన "స్త్రీకి భర్తపై కలిగే వాంఛ" మరియు "పురుషడు స్త్రీని ఏలుట" వంటివి దేవుని ప్రణాళిక గనుక వాటిని మనము నెరవేర్చవలసినవారమైయున్నాము అంటారు. ఇది ఎంతవరకు వాస్తవం. """త్సుక్వ" అనే ఈ పదము స్త్రీ తన దృష్టిని దేవునిపైపు నుండి పురుషునివైపునకు త్రిప్పుకుం టుంది అనే భావనను సూచించుచున్నది. (స్త్రీ తన భర్తపట్ల వాంఛ కలిగివుంటుందా? వార్తావాహిణి చూడండి). పురుషుడు స్త్రీని ఏలుట అనేది దేవుని ప్రణాళికలోని స్త్రీ పురుషులకున్న సమాంతరాధికా రమును మార్చివేసేదిగా వున్నది. ఆదికాండము మొదటి రెండు అధ్యాయాలలో ఒకరిపైఒకరు ఆదిపత్యము కలిగివుండమని ఎక్కడా చెప్పబడలేదుగాని ఇద్దరు కలిసి సృష్టిని ఏలమని చెప్పబడింది (ఆదికాండము 1:28). ఒకరినొకరు ఏలుట అనేది అనేక పాపసంబంధమైన కార్యకలాపాలకు దారి తీసేదిగా వుంటుంది. గర్వము/దూషణ, పితృస్వామ్యం/మాతృస్వామ్యం, మాక్వాదం/స్త్రీ వాదం వంటివి ఇందులో చోటుచేసుకునేవిగా వుంటాయి.

**ముగింపు**

ఆదికాండము 3వ అధ్యాయములో పతనమైన మానవలోకమును గూర్చిన పరిణామాలను దేవుడు తెలియచేసాడు. స్త్రీని గూర్చి (త్సుక్వ) పురుషునిగూర్చి (మషాల్) అనేవి లోకములో గొప్ప మార్పును తీసుకురాగల శక్తివంతమైన దేవుని కుటుంబానికి చెందినవి కావు. అవి పతనావస్థలో దేవుని గొప్ప ప్రణాళికను భంగపరిచి స్త్రీ పురుషుల మధ్యనున్న ఐక్యతను తీసివేసిన భయానక విషాదానికి సూచనలు.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?